# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గురువారం THURSDAY 13.2.2025

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 249 || వెల (Price) రూ.6.50


గురువారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 6-17. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 8-22 వరకు. నక్షత్రం: మఖ రాత్రి 9-07 వరకు. వర్జ్యం: ఉదయం 8-21 నుంచి ఉదయం 10-03 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-35 నుంచి ఉదయం 11-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి పగలు 3-57 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-33 నుంచి రాత్రి 8-15 వరకు.


నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..







# రజతోత్సవ సంరంభం

# బీఆర్‌ఎస్ సన్నద్ధం

**ఏప్రిల్ 27తో గులాబీ పార్టీకి 24 ఏండ్లు పూర్తి**

**25వ ఏట ప్రవేశించనున్న తెలంగాణ ప్రజల పార్టీ**

**భారత చరిత్రలోనే విభిన్న, వినూత్న రాజకీయశక్తిగా బీఆర్‌ఎస్ ముద్ర**

**తెలంగాణే జెండా, ఈ ప్రాంత ప్రయోజనాలే ఎజెండాగా ముందుకు..**

**ముండ్లబాటలో నడిచి, స్వప్నించిన రాష్ట్రాన్ని సాకారం చేసిన కేసీఆర్**

**14 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమం ప్రస్థానం.. 10 ఏండ్లు పరిపాలనా పథం**

**పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ప్రారంభ వేడుకలకు బీఆర్‌ఎస్ సమాయత్తం**

*గులాబీ జెండా.. ఎక్కడ రెపరెపలాడినా తెలంగాణే గుర్తుకొస్తుంది. ఆ జెండాను తెలంగాణ అస్తిత్వ పతాకంగా నిలిపిన కేసీఆర్ అనే మూడక్షరాలు మెరుస్తాయి. ఆ మెరుపే తెలంగాణను తేజోమయం చేసిన విద్యుల్లత. ఆ పార్టీ భారత రాష్ట్ర సమితి. తెలంగాణే జెండాగా, ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్‌ఎస్. దేశంలోని అన్ని రాజకీయ పక్షాలను ఒప్పించి, తెలంగాణను సాధించి, తెచ్చిన రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపింది. తెలంగాణ తలరాతను మార్చి సువర్ణాక్షరాలతో చరిత్రను లిఖించింది. జలదృశ్యం నుంచి ప్రస్థానం మొదలు పెట్టిన పార్టీ ఏప్రిల్ 27తో 25వ పడిలోకి అడుగుపెడుతున్నది. పార్టీ రజతోత్సవ ఆవిర్భావ సంరంభాన్ని ఘనంగా నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ సమాయత్తమవుతున్నది.*

› 3

## బహిరంగ సభపై సమాలోచన

ఈ నెలాఖరులో జరుపుదామా.. ఏప్రిల్ చివరనా?

సెప్టెంబర్‌లో అధ్యక్ష ఎన్నికల వేళ నిర్వహిద్దామా?

బహిరంగ సభపై బీఆర్‌ఎస్ ముఖ్యనేతల చర్చలు

త్వరలో జరిగే కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27తో 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన త్వరలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం. అయితే, ముందు అనుకున్నట్టుగా ఈ ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ నిర్వహించి, అప్పటి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి › 3వ పేజీలో

## గుండె గుడిలో గులాబీ పార్టీ



*గులాబీ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారనడానికి నిదర్శనం ఈ దృశ్యం. కొడంగల్ నియోజకవర్గం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కావలి పార్వతమ్మ బుధవారం మన్నెంకొండ వేంకటేశ్వర స్వామి దర్శనానికి బయల్దేరింది. తుంకిమెట్ల స్టేజీ వద్ద బీఆర్‌ఎస్ జెండా గద్దె కనిపించడంతో ఆమె భావోద్వేగానికి లోనైంది. గద్దెకు కొబ్బరికాయ కొట్టి, అగర్‌బత్తీ వెలిగించి మొక్కింది. స్థానికులు పలకరిస్తే.. 'మా దేవుడు కేసీఆర్ సార్.. ఆయన ఇచ్చిన నీళ్లు తాగే బతుకుతున్నం. మళ్లీ ఆయనే రావాలి' అంటూ పార్వతమ్మ చెప్పకొచ్చింది.*

# స్థానికం వాయిదా!

## జూలై వరకు ఎన్నికలు లేనట్టే!



*కులగణన రీసర్వేతో స్థానిక ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా లేవని తేలిపోయింది. ఈ నెల 16 నుంచి 28 వరకు మళ్లీ సర్వే నిర్వహిస్తామని చెప్తున్నది. మార్చి 8 వరకు ఆ ప్రక్రియ కొనసాగనుంది. ఆ తర్వాత వరుసగా వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యేసరికి నిండు ఎండాకాలం రానున్నది. పైగా 42శాతం కోటాకు చట్టబద్ధతపై స్పష్టత రావాల్సి ఉన్నది. సమ్మర్ సమస్యల నేపథ్యంలో జూలై వరకు ఎన్నికలకు వెళ్లే యోచనలో ప్రభుత్వం లేదని తెలుస్తున్నది.*

కులగణన రీ సర్వేతో మళ్లీ మొదటికి

గణాంకాలపై మార్చిలో అసెంబ్లీ..చర్చ

ఆ వెంటే వరుసగా వార్షిక పరీక్షలు

42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత

కల్పించేదాకా ముందుకెళ్లలేని పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి12 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జూలై దాకా లేనట్టేనని స్పష్టమవుతున్నది. కులగణనలో పాల్గొననివారి వివరాలు తిరిగి సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఎన్నికల వాయిదా అనివార్యమని తెలుస్తున్నది. రాష్ట్రంలో పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీకాలం ఇప్పటికే ముగిసింది. వాటికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. ఈ నెలలోనే నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ వచ్చింది. ఎన్నికల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లను డెడికేటెడ్ కమిషన్ స్థిరీకరించాల్సి ఉన్నది. వాస్తవంగా కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. సర్వే నిర్వహించడంతోపాటు, ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ నుంచి › 3వ పేజీలో



జూన్‌లోనే పంచాయతీ ఎన్నికలు!

### ముందే చెప్పిన నమస్తే తెలంగాణ

సర్వే లోపాలపై వరుస కథనాలు

కులగణన ఆధారంగా స్థానిక ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత

ఇప్పట్లో ఎన్నికలు ఉండబోవని వెల్లడి

నమస్తే తెలంగాణ చెప్పిందే నిజమైంది. లోపభూయిష్టంగా నిర్వహించిన సర్వేకు చట్టబద్ధత కష్టమేనని, స్థానిక ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని పేర్కొంటూ వరుస కథనాలు ప్రచురించింది. బీసీ సంఘాలను కదిలించింది. కులగణన రీసర్వేకు ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో నమస్తే ప్రయత్నాన్ని సామాజిక వేత్తలు, బీసీ సంఘాల నేతలు ప్రశంసిస్తున్నారు.



# 16 నుంచి రీసర్వే

**28 వరకు మరోసారి కులగణన నిర్వహిస్తం**

**ఇప్పటివరకు పాల్గొనని వారికి అవకాశం**

**3 పద్ధతుల్లో కుటుంబాల వివరాల నమోదు**

**టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేస్తే అధికారులొస్తరు**

**మండల ఆఫీసుల్లో అందుబాటులో ఉంటరు**

**ఆన్‌లైన్‌లోనూ నమోదుకు అవకాశం కల్పిస్తం**

**మార్చి మొదటివారంలో అసెంబ్లీలో చర్చిస్తం**

**ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

హైదరాబాద్, ఫిబ్రవరి12 (నమస్తే తెలంగాణ) : ఇప్పటివరకు సర్వేలో పాల్గొనని వారికి అవకాశం కల్పించేందుకు ఇంటింటి సర్వేను మళ్లీ నిర్వహించనున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 16 నుంచి 28వ తేదీ వరకు వివరాల నమోదుకు అవకాశం ఇస్తున్నట్టు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల › 3వ పేజీలో

## సర్కారు మెడలువంచిన బీఆర్‌ఎస్

కులగణన తప్పుల తడక అని మొదటినుంచీ వాదిస్తూ వచ్చిన బీఆర్‌ఎస్

రీసర్వేపై అసెంబ్లీలోనూ ఒత్తిడి.. ఎట్టకేలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం

మిగిలిన కొంతమందికి కాదు.. మళ్లీ పూర్తిగా సర్వే చేస్తేనే సమగ్రత

బీసీలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి: పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఈసారైనా ఇంటింటికీ పంపాలి: వద్దిరాజు; సమగ్రంగా చేపట్టాలి: తలసాని

› 2

# ఓటమి భయంతోనే వెనుకంజ



**స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడే వద్దని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం!**

**ఎండాకాలంలో తాగునీటి కోసం ప్రజలు తిరగబడే ప్రమాదమున్నదని ఆందోళన**

**కులగణన, భరోసాపై తీవ్ర వ్యతిరేకత..**

**పల్లెల్లో సానుకూలత లేదన్న సంకేతాలు**

**ఎమ్మెల్యేలూ తిరిగే పరిస్థితి లేదని చర్చ**

**ఈ సమయంలో ఎన్నికలకు వెళ్లి ఓట్లు అడగటం పెద్ద సాహసమేనని నిట్టూర్పు**

**వానకాలం వచ్చేదాకా ఆగాలని నిర్ణయం**

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : వచ్చే ఎండకాలం గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉంటుందన్న నివేదికలు అందుతున్నాయని, ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఫలితాలు ఎదురుతంతాయని, వర్షాలు పడే వరకు ఎన్నికలకు వెళ్లకుండా ఆగుదామని మంత్రివర్గ అత్యున్నత స్థాయి సమావేశంలో నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించినట్టు తెలిసింది. మార్చి, ఏప్రిల్‌లో పల్లెల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉంటుందని, అలాంటి సమయంలో వెళ్లి ఓట్లు అడిగితే ప్రజలు తిరగబడతారని అభిప్రాయపడ్డట్టు సమాచారం. ఇప్పటికే మిషన్ భగీరథ నీటి సరఫరాలో అవాంతరాలు › 5వ పేజీలో

**రాలిన మట్టిపూలు 425**

## మరో రైతు ఆత్మహత్య

› 10

మహబూబాబాద్ జిల్లాలో విషాదం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 | 100 | 177 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 122 | 201 |

Conditions Apply

Issued in the interest of consumers



IIFL FINANCE

కల మీది. గోల్డ్ లోన్ మాది.

తక్కువ వడ్డీ రేట్లు*

*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి

63 9111 9111


## మద్యంపై మహిళల పోరు



*మద్యం అమ్మకాల అరాచకంపై మహిళలు తిరగబడ్డారు. ఇబ్బడి ముబ్బడి బెల్ట్‌షాపుల ద్వారా మద్యం ఏరులైపారుతున్న నేపథ్యంలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరు మహిళలు పోరాటానికి దిగారు. గ్రామంలో మద్యం నిషేధిస్తున్నామని, అమ్మితే లక్ష, తాగితే 20 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.*

## లోను కట్టలేదని గేటు ఎత్తుకెళ్లారు



*జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన ప్రేమలత అనే పాడిరైతు బర్రెల కోసం తీసుకున్న లోన్ డబ్బులు పూర్తిగా చెల్లించలేదంటూ డీసీసీ బ్యాంకు సిబ్బంది ఇలా ఇంటి గేటును తొలగించి వెంట తీసుకెళ్లారు.*

# క్యాబినెట్ విస్తరణ కోల్డ్ స్టోరేజీకి

**నల్లగొండ జిల్లాలో ఆ రెండు కుటుంబాలతోనే కిరికిరి**

**తన భార్యకు ఇవ్వాలని ఒకరు.. తనకే ఇవ్వాలని మరొకరు**

**రంగారెడ్డి జిల్లాలో ఒకే సామాజికవర్గం నేతల పోటాపోటీ**

**మంత్రివర్గ విస్తరణకు ఆటంకంగా సామాజిక సమీకరణలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న క్యాబినెట్ బెర్తులను మరికొంతకాలంపాటు కోల్డ్‌స్టోరేజీలోనే ఉంచాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే మంత్రివర్గంలో చోటు సంపాదించిన రెండు కుటుంబాలు రెండో బెర్తు కోసం పట్టుబడుతుండటం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఒకే బలమైన సామాజికవర్గానికి చెందిన ఇద్దరు నేతలు పట్టువీడకపోవడంతో విస్తరణపై పీఠముడి పడినట్టు తెలుస్తున్నది. మరోవైపు, ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రికి గిట్టని వ్యక్తికి అనివార్యంగా మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుండటం కూడా మంత్రివర్గ విస్తరణ జాప్యానికి కారణమని కాంగ్రెస్ వర్గాలు బహిరంగంగానే చర్చించుకుంటున్నాయి.

### 6 స్థానాలకు 8 మంది రెడ్లు పోటీ

ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సామాజిక సమీకరణలకు అనుగుణంగా ప్రపోజల్స్ లిస్టుతో ఢిల్లీకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం ఇటీవల రాష్ట్ర పార్టీ నేతలను ఆదేశించినట్టు తెలిసింది. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులు చర్చించి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఒక్కొక్కటి చొప్పున, బీసీలకు ప్రత్యేకించి › 6వ పేజీలో

## ఏడాది దాటినా సమస్యలు పరిష్కారం కాలే

**దీపావళి తర్వాత చర్చలన్నారు..ఇంకెప్పుడు?**

**ఉద్యోగులు, సంఘాల నేతలకు మంత్రులు విలువనిస్తలేరు**

**టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**

› 6

## 622 పేజీలతో కొత్త ఐటీ బిల్లు

మొత్తం 536 సెక్షన్లు.. 16 షెడ్యూళ్లు

నేడు పార్లమెంట్‌కు తెచ్చే అవకాశం

అసెస్‌మెంట్ ఇయర్ స్థానంలో ట్యాక్స్ ఇయర్

వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి

› 8

## ఉచితాలిస్తే ప్రజలు పనిచేయరు!



ఉచిత హామీలు ఎంతమాత్రం మంచివి కాదు

సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

ఉచితాల పేరిట ప్రజల్ని పరాన్నజీవులుగా మార్చట్లేదా? అంటూ రాజకీయ పార్టీలకు ప్రశ్న

పథకాలతోనే కార్మికుల కొరత: ఎల్అండ్ చైర్మన్

› 7